ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి **ఆంధ్రప్రగతి**

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -182 పేజీలు - 08 వెల - 04/-

శుక్రవారం 25 ఏప్రిల్ 2025

## ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై వర్క్‌షాప్

**వర్క్‌షాప్‌కు హాజరై ప్రారంభోపన్యాసం చేసిన సీఎం చంద్రబాబు**

**ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపై సీఎం మార్గనిర్దేశం**

**ఈ వర్క్‌షాప్‌కు హాజరైన సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు**




అమరావతిఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి: 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. మిగతాది 2లో...



## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే

**%ప్రతీకార చర్యలను ప్రకటించిన పాకిస్తాన్**

**సిమ్లాతోసహా అన్ని ఒప్పందాలు రద్దు**

**పాక్ గగనతలంమీదుగా భారత్ విమానాల ప్రయాణంపై నిషేధం**

**భారతీయులకు సార్క్ వీసా పర్మిట్లు నిలిపివేత**

**భారత్‌తో వాణిజ్య లావాదేవీలకు బ్రేక్**

2లో

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

**గాంధీ కలలను నిజం చేశాం**

**ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్**

**ఎక్స్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్,ఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి: తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు

## డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం**

**అవినీతి మితిమీరిపోయింది**

**అప్పనంగా విశాఖలో భూముల పందేరం**

**తెగువ చూపిన**

**వైఎస్సార్ కార్యకర్తలకు సెల్యూట్**

**బాబు సింగిల్ డిజిట్‌కు రాక తప్పదు**

**ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ కీలక వ్యాఖ్యలు**



అమరావతిఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి:ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన.. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు.మిగతాది 2లో...

## గ్రామాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి..!

**గాంధీ మహాత్ముడి ఆశయం కూడా అదే**

**పంచాయితీ నిధులు వాటికే ఖర్చు చేస్తున్నాం**

**జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవంలో డిప్యూటి సిఎం పవన్**



అమరావతిఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి: గ్రామాలు స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలుగా ఏర్పడాలని గాంధీజీ చెప్పేవారని, తాను నగరాల్లో ఉన్నా.. పల్లెల్లో ఉండాలనే కోరిక ఉండేదని డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పల్లెల అభివృద్ధి ఎంతో కీలకం అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులు వాటికే ఖర్చు చేయాలని చెప్పానని.. అలాగే అమలు చేస్తున్నానని అన్నారు. ఈ విషయంలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్న శశిభూషణ్, కృష్ణ తేజ , ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.మిగతాది 2లో...

## ఉగ్రదాడి మృతులకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి..



హైదరాబాద్,ఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి:పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం సిఎం, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కమిగతాది 2లో...

## ఉగ్రవాదులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే..!

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక**

- వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే



పట్నా,ఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి: ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళు లర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారుమిగతాది 2లో...

## ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు

- ప్రధాన ప్రతిపక్ష ఎంపి రాహుల్ గాంధీ
- నేడు అనంత్ నాగ్‌లో రాహుల్ గాంధీ పర్యటన




న్యూఢిల్లీ ఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి:
పహల్గామ్ ఉగ్రదాడులు జరగడానికి భద్రతా వైఫల్యాలే ప్రధాన కారణం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంగీకరించారు. దాడుల విషయంలో భద్రతా బలగాలు నిర్లిప్తత , ఇంటలిజెన్స వర్గాల పర్యవేక్షణా లోపాలు ఉన్నాయనే వాదనల నేపథ్యంలోనే గురువారం ఇకకడ అఖిలపక్ష భేటీ జరిగింది. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి టెర్రర్ క్యాంప్‌లను ఏరివేయాలని సమావేశంలో పార్టీలకు అతీతంగా నేతలు అంతా పిలుపు నిచ్చారు. నిర్ణయాత్మక చర్యలు తప్పనిసరి, ఉదాసీనత పనికిరాదని వివరించారు. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించుకునేందుకు, తదుపరి చర్యల ఖరారుకు అఖిల పక్ష సమావేశాన్నిరహస్యంగా నిర్వహించారుమిగతా2లో...

# ఉగ్రవాదులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే..!

(మొదటి పేజీ తరువాయి)

. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు

(మొదటి పేజి తరువాయి)

బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యం లేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చేశారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబుగారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి.. దోచుకుంటున్నారు. పైనుంచి కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు- ఖరీదు చేసే భూములిస్తున్నారు. ఒక చిన్న ఇంట్లో



రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది. అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు. విశాఖఫట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500- 2000 వేల కోట్లు- ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు. లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు-. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్లు రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇవ్వడం, అందులో 8శాతం కమిషన్లుగా తీసుకోవడం.. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు.. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడని అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను.

చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు-.. ఇంకోరోజు ఐపీఎస్ ఆధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే.. ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదన్నారు. ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నానని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అవినీతి విరుచుకుపడిందని, ప్రజలపై భారం పెడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని దెబ్బతీశారని జగన్ విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో 4 లక్షల పింఛన్లు తీయించారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా దిగజార్చారని జగన్ విమర్శించారు. జగన్ హయాంలో డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు వెళ్లేవని గుర్తుచేశారు. వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన జగన్, 'జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానఅని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ప్రజలు మోసాన్ని గుర్తించి ఆయనను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేస్తారని జగన్ హెచ్చరించారు.

# గ్రామాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి..!

(మొదటి పేజి తరువాయి)

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ గురువారం అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిని చూపిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, మౌలిక వసతుల కల్పన వంటి పురోగతిని పవన్‌కు అధికారులు వివరించారు. అంతకుముందు కార్యక్రమంలో పహెల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ అందరూ మౌనం పాటించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు- అయిన సందర్భంగా తాను పంచాయతీ రాజ్ శాఖను ఇష్టంగా ఎంచుకున్నానని చెప్పారు. నేడు గ్రామాల్లో రోడ్లు, నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించడంలొ కీలక పాత్ర వారిదేనన్నారు. ఈ అభివృద్ధి పనులకోసం నగలు తాకట్టు- పెట్టి పనులు చేశారని, నిధులు రావడంలో కొంత జాప్యం జరిగిందన్నారు. దీని వల్ల కాంట్రాక్టర్‌లకు బిల్లులు ఇవ్వలేక పోయామన్నారు. త్వరలో నిధులు వస్తాయని... అందరికీ బిల్లులు చెల్లిస్తామని పవన్ కళ్యాణ్ భరోసా ఇస్తున్నామన్నారు. పంచాయతీల వ్యవస్థ బలోపేతం చేయడం కోసం తొలుత అధ్యయనం చేశానని, సిఫార్సులు, డబ్బులు లేకుండా బదిలీ ఉండదనే అభిప్రాయం ఉందన్నారు. ఎవరూ పైరవీలు చేయవద్దని తన పేషీ నుంచి ఆదేశాలు స్పష్టంగా ఇచ్చానని చెప్పారు. ఈసారి అన్ని స్థాయిల్లో అవినీతి లేకుండా బదిలీలు జరిగాయన్నారు. తాను సమర్థవంతంగా పని చేసే అధికారులను వెతికి పట్టు-కున్నానని, గతంలో నిర్లక్ష్యానికి గురి కాబడిన వారిని గుర్తించి ప్రతిభ ఆధారంగా పోస్టింగ్



ఇచ్చానని చెప్పారు. తనకు అనేక రూపాల్లో సిఫార్సులు వచ్చినా తాను నిబంధనల ప్రకారం వెళతానని చెప్పి అమలు చేశానన్నారు. కొన్ని గ్రామాలు వర్గ పోరు, కులాలపోరు వల్ల నష్టపోయాయని, కూటమికి చెందిన సర్పంచ్‌లు లేకపోయినా.. మేము ప్రజలకోసం ఆలోచన చేశామన్నారు. పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపిపిలకు ఇచ్చే మర్యాద, గౌరవం ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి నిధులు కూడా మళ్లించిందని, రూ. 1120 కోట్లు మన ప్రభుత్వం వచ్చాక పంచాయతీల అభివృద్ధికి వినియోగించామని పవన్ చెప్పారు. 100 నుంచి పది వేలు, 250 నుంచి 25 వేలు పంచాయతీల కు పెంచామన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీ అనే పదం వాడకూడదన్నారు. గ్రామాల అభివృద్ధికి వాడే శ్రామికులు అంటే బాగుంటు-ందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూడా దీనిపై ఆలోచన చేయాలని, నరేగా శ్రామికులు గానే ఇక నుంచి అందరూ పిలవాలని, ఉపాధి శ్రామికులకు వంద రోజుల పనికల్పించామన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేశామని, రూ. 10,690 కోట్లు- తొమ్మిది నెలల పాలనలో ఖర్చు చేసి గ్రామాలు అభివృద్ధి చేశామన్నారు. రూ. 1005 కోట్లతో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి చేశామన్నారు. ఏపీ అభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ పని తీరు చాలా కీలకమని, ఉద్యోగులు, సిబ్బందికి మేము ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో మోదీ, చంద్రబాబు నాయకత్వంలో మన ఎపి 24వ స్థానం నుంచి రెండో స్థానంలోకి వచ్చిందన్నారు. చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు ఉంటాయ నేందుకు ఇదే నిదర్శనమన్నారు. గ్రామాల్లో కలప మొక్కలు పెంచాలని నిర్ణయించామని, ఎపిలో నాలుగో వంతు ఉన్న దేశాల్లో కలప ప్రధాన ఆదాయ వనరుగా ఉందన్నారు. ఏపిలో కూడా కలప పెంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. గ్రామాల్లో ఉష్ణోగ్రతలు తగ్గించడంతో పాటు-, ఆదాయం కూడా వస్తుందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ ఈ దిశగా ఆలోచన చేయాలని సూచించారు. స్వర్ణంధ్ర, ఆత్మ నిర్భర్ భారత్ సాధించేలా అందరూ కలిసి నడవాలని పిలుపిచ్చారు. చాలా ప్రాంతాల్లో పాఠశాలలకు ఆట స్థలాలు లేవని, రైల్వే కోడూరులో ఒక గ్రామంలో ఆట స్థలం కొని ఇవ్వాల్సి వచ్చిందన్నారు. చాలా గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, గ్రామాల్లో అసలు ఎంత భూమి ఉంది... ఎవరెవరు స్వాధీనం చేసుకున్నారో తేల్చలని అధికారులకు సూచించారు. ఎటు-వంటి రాజకీయ పక్షాల అడ్డంకులు ఉన్నా తనకు చెప్పాలన్నారు. అన్ని గ్రామాల్లో స్థలాల వివరాలు తనకు అందించాలి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై వర్క్‌షాప్

(మొదటి పేజి తరువాయి)

ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు కూడా వచ్చారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది.

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన జరిగింది. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై నిపుణులు ప్రజంటేషన్ ఇచ్చారు.

ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు.

## ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు

(మొదటి పేజి తరువాయి)

లోపాలు జరిగినందునే ఇప్పుడు మనం అంతా కలిసి కూర్చుని పరిస్థితిని సమీక్షించుకుంటున్నామని , అంతా సవ్యంగా ఉంటే ఇక ఇటువంటి భేటీల అవసరం ఏముంటుందని విపక్షాలపై ఆయన సున్నితంగా విమర్శలకు దిగారు.ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా ఎప్పుడో ఒక్కసారి , ఏదో ఓ చోట అవాంఛనీయ ఘటనలు జరుగుతాయి. పహల్గామ్ తరహా దాడికి తావుండదని భావిస్తూ వచ్చి ఉంటామని, అదును చూసుకుని ఉగ్రవాదులు రెచ్చిపొయ్యారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వివరణ తరువాత ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తామంతా తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిని సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నేతలు అడిగి తెలుసుకున్నారు. ఉగ్రవాద చర్యలకు గట్టి జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దిశలో తామంతా ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాలన్ని కూడా పహల్గామ్ దాడులను ఖండిస్తున్నాయి. దాడులకు కారకులు అయిన వారిని గుర్తించడం,తెరెనుకున్న శక్తులను కనగొని చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు.

చిరకాలంగా చితికిపోతున్న కశ్మీర్ పట్ల దేశం యావత్తూ ఆవేదన చెందుతోంది. ప్రత్యేకించి ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ చర్యలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ శుక్రవారం అనంత్‌నాగ్‌లో పర్యటిస్తారని పార్టీ అధ్యక్షులు ఖర్గే ఆ తరువాత మీడియాకు తెలిపారు. ఉగ్రవాదంపై తీవ్రస్థాయి పోరు తప్పదు. ఈ దిశలో దేశం అంతా కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందని టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ చెప్పారు. ప్రస్తుత పరిస్థితి గురించి ఈ సమావేశంలోనే ఇంటలిజెన్స్ బ్యూరో సీనియర్ అధికారులు, ప్రభుత్వ తరపు ప్రతినిధులు ఎంపిలకు వివరించారు. భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ తెలిపారు.గురువారం జరిగిన అఖిలపక్ష భేటీకి ఖర్గే , టిఎంసి ఎంపీలు, నేతలు తరలివచ్చారు. ఉగ్రవాదం అణచివేతకు అన్ని చర్యలు తీసుకుంటుందని , ప్రతిపక్షాలకు ప్రభుత్వం తరఫున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అయితే ఎటువంటి చర్యలకు దిగుతామనేది, ఎప్పుడు? ఎక్కడా అనేది వివరించలేదు. ప్రతిపక్షం కూడా ఈ విషయంలో వివరాలకు పట్టుబట్టలేదని వెల్లడైంది. ఇప్పటి సమావేశంలో అంతా కలిసి సానుకూల నిర్ణయానికి వచ్చామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విలేకరులకు తెలిపారు.

## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే

### ప్రతీకార చర్యలను ప్రకటించిన పాకిస్తాన్

ఇస్లామాబాద్ : పహల్గామ్ దారుణ దాడి తర్వాత భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల నేపథ్యంలో మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము ప్రతిస్పందించాలని పాకిస్తాన్ నిర్ణయించింది. దీంతో పాక్ భద్రతా వ్యవహారాల అత్యున్నత కమిటీ గురువారం సమావేశమై గంటల తరబడి చర్చించి భారతదేశంతో ప్రస్తుతం ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్న ఒప్పందాలనూ ప్రస్తుతానికి రద్దుచేసుకోవాలని నిర్ణయించింది. భారతదేశం పాకిస్తానీ పౌరులకు అన్ని వీసాలను రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇస్లామాబాద్ కూడా సార్క్ వీసా మినహాయింపు పథకం కింద భారతీయులకు జారీ చేసిన పర్మిట్లను నిలిపివేయాలని నిర్ణయించింది. హైకమిషన్ లోని భారత దౌత్య సిబ్బంది సంఖ్యను 30కి కుదించాలని నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారత నిర్ణయాన్ని మాత్రం పాకిస్తాన్ జీర్ణించుకోలేకపోయింది.దీనిని చావుదెబ్బగా భావించిన ఇస్లామాబాద్ మరో గత్యంతరం లోని పరిస్థితుల్లో ఈ ఒప్పందం ప్రకారం పాక్ కు నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం నదీజలాల హక్కుల అతిక్రమణగా పేర్కొంది. దీనిని యుద్ధ చర్య గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై నేషనల్ పవర్ స్పెక్ట్రం స్పందిస్తుందని మాత్రం పేర్కొంది. పాక్ లో ప్రవహించే సింధు, జీలం, చీనాబ్.. జలాలు పారకపోతే.. సగం దేశం ఎడారిగా తయారవుతుంది. కోట్లాది మంది పై దీని ప్రభావం పడుతుంది. ఇప్పటికే పాకిస్తాన్ లో తీవ్రమైన నిటి కొరత ఉంది. భారత్ అశనిపాతం వంటి నిర్ణయంతో పాకిస్తాన్ కు చావుదెబ్బ తప్పదు. కానీ, పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. సిమ్లాతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల నిలిపివేత పాకిస్తాన్ హక్కుగా పేర్కొంది. కానీ, భారతదేశం తన నిర్ణయాలని విరమించుకునే వరకూ తామూ సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ఒప్పందాలను రద్దు చేసుకునే హక్కును వినియోగించుకొంటున్నట్లు పాక్ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఉగ్రదాడి మృతులకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి..

(మొదటి పేజి తరువాయి)ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ ఉగ్రదాడిలో 28 పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, జపాన్ పర్యటన ముగించుకుని నిన్న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సిఎం రేవంత్ కు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టండి.

## -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 24:** రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజనేయులు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్ రెడ్డి, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇంకా పూర్తి చేయలేదని... వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను జెసి ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ వెలుగుల ఏర్పాటు పనులు, నేషనల్ హైవే పరిధిలో అవసరమై గుర్తించిన ప్రదేశాల్లో బ్యారేకేడ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎన్హెచ్ 40 చాబోలు సమీపంలో ప్రమాదాల నివారణ కోసం బ్యారేకేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే శాంతిరాం ఆసుపత్రి దగ్గర కూడా బ్యారేకేడ్స్ తో పాటు ఇల్యూమినేషన్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రైతునగరం రోడ్డు వైపు ఉన్న పాట్ హోల్స్ అన్నిటిని క్లియర్ చేసామని ఆర్ అండ్ బీ ఎస్ఈ జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అహోబిలం బైపాస్ రోడ్డు నుండి నంద్యాలకు వచ్చే వాహదారులు ఆపోజిట్ దారిలో రావడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని వాటి నివారణ కోసం సి-కర్వ్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని, చిన్నకందుకూరు రోడ్డు దగ్గర కూడా సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ దారిలో వెళ్తున్నారని, అదే విధంగా చాగలమర్రి గ్రామం మద్దూరుమెట్ట దగ్గర కూడా వాహనదారులు సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ రావడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్లగడ్డ డిఎస్పీ వివరించగా క్షేత్ర స్థాయి పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కుల్లూరు రాస్తా దగ్గర ఒక్కవైపు మాత్రమే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారని ఇంకొక వైపు కూడా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఆల్ఫా కాలేజ్ దగ్గర ఆర్టీసీ బస్సులు సూచించిన ప్రదేశంలో నిలబడేలా చూడాలని ఆళ్లగడ్డ డిఎస్పీ జాయింట్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలో మొత్తం 23 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని అందులో 11 పూర్తి కాగా, ఇంకా 12 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డోన్ మండలం ఉంగరాలగుండ్ల దారిలో రైలింగ్ పెండింగ్ ఉందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చేలా ఐరాడ్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. డోన్ ఎన్హెచ్ 40 ప్రాంతంలో ప్రమాదాల నివారణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కోరారు. హిట్ అండ్ రన్ కేసుల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందేమార్ట్ పార్కింగ్ స్థలంలో ఇతర వస్తువులు ఉంచడం వల్ల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నూనెపల్లె జంక్షన్ నుండి అయ్యలూరు మిట్ట వరకు మెరుగైన విద్యుత్ సరఫరా లేవని వాటిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మీద మార్కింగ్స్ వేయాలని, కొన్ని ప్రాంతాల్లో డస్ట్ బిన్స్ రోడ్డు మీద పెడుతున్నారని వాటికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నగరంలోకి హెవీ లోడ్ వాహనలు ఏ సమయంలో రావాలి అనే బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా తర్ధూరు, నాగలూటి ప్రాంతంలో అప్రోచ్ రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు వారు కోరారు.

## జిల్లా విద్యాశాఖ అధికారికి ఘనంగా సన్మానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** నంద్యాల ప్రస్తుత జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ని సన్మానించి ప్రైవేటు సంస్థల ఆర్ టి ఈ (12) 1సి ఆన్లైన్ పోర్టల్ రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికై వినతి పత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్2025 సంవత్సర 10వ తరగతి ఫలితాలను ఏపీ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు 23వ తేదీన విడుదల చేశారు ఈ ఫలితాల్లో నంద్యాల జిల్లా గత సంవత్సరాల కంటే ఈ సంవత్సరమే అధిక శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో17వ స్థానంలో నిలిచింది. ఈ శుభ సందర్భంగా నంద్యాల జిల్లా ఏపీ పి ఎస్ ఏ సంఘ సభ్యులు అందరూ కలిసి మన నంద్యాల ప్రస్తుత డీ.ఈ.వో శ్రీ పి. జనార్ధన రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంలోనే ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలైన ఆన్లైన్ ఓటర్ రిగార్డింగ్ 12(1) %ఎ% ఆర్.టి.ఈ. అడ్మిషన్ల స్కూల్స్ రిజిస్ట్రేషన్ ఆన్ ఆన్లైన్ పోర్టల్ సంబంధించి ఖచ్చితమైన ఫీజులపై వివరణ వంటి విషయాల సవరణపై సమయం ఇవ్వవలసినదిగా కోరుతూ ఎంజెఎఫ్. లయన్. ఎం. జి. వి. శ్రీరవీంద్రనాథ్(జిల్లా ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఎ), శ్రీ దండే.దస్తగిరి (రీజినల్ ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఎ), బాలచంద్రుడు (టౌన్ ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఎ), పడకండ్ల. సుబ్రహ్మణ్యం, రసూల్ ఆజాద్, సి. ఆరిఫ్ హుస్సేన్, కిరణ్ ఆనంద్ తదితర ప్రముఖులు కలిసి విజ్ఞప్తి పత్రాన్ని డీఈవో కు అందజేయడం జరిగింది.

## పటిష్ట ఓటర్ల జాబితాను రూపొందిస్తాం.

### -జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 24:** ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగించేందుకు నిర్వహణను మరింత పటిష్టం చేస్తామని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పటిష్టమైన ఎన్నికల జాబితా, నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, బీఎస్పీ తరఫున కొట్టం శ్రీనివాసులు, సిపిఎం తరపున కే శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ తరఫున రియాజ్ భాషా, వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సాయిరాంరెడ్డి, జనసేన పార్టీ తరఫున రవికుమార్, ఎలక్షన్ సూపరిండెంట్ జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పటిష్టమైన ఓటర్ల జాబితా రూపొందించి ఎన్నికల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకున్న తీసుకుంటున్నట్లు తెలిపారు. గత సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిబంధనల మేరకు ఎన్నికల సంఘానికి నివేదించామన్నారు. రాజకీయ పార్టీలు బూతు ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జాయింట్ కలెక్టర్ పార్టీ ప్రతినిధులను సూచించారు. సిపిఎం పార్టీ తరపున నర్సింహులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులతో పాటు డెత్ ఓటర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్ల స్లిప్పులలో పేర్లతో పాటు ఫోటో కూడా ఉంటే సులువుగా ఓటర్లు గుర్తించవచ్చని ఇందుకు తగు చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు.

## పెహల్గాం దుర్ఘటనకు నిరసనగా జనసేన ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన కార్యక్రమం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** పెహల్గాంలో జరిగిన దుర్ఘటనకు నిరసనగా జనసేనా పార్టీ అదిష్టానం ఆదేశానుసారంగా మూడురోజుల పాటు ప్రకటించిన సంతాప దినాలలో భాగంగా నంద్యాల జనసేనా నాయకులు రాచమడుగు చందు, సుందర్ ల ఆధ్వర్యంలో మొదటి రోజు సాయంత్రం గాంధీ చౌక్ కూడలి నందు కోవొత్తులతో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.రెండవ రోజు భాగంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయం ప్రక్కన నంద్యాల కఠిక నేలపై కూర్చోని మౌన దీక్ష చేపట్టి జరిగిన ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.నేడు మూడవ రోజున పట్టణంలోని స్థానిక శ్రీనివాస్ సెంటర్ లో మానవ హారంగా ఏర్పడి బాధిత కుటుంబాలకు సంఘీభావంగా వారి కుటుంబాలకు భగవంతుడు మనో ధైర్యం కల్పించాలని తెలియజేయనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు మారాచు గురు బాబు ,సీనియర్ నాయకులు,జనసేన రాము, దండు మురళి మరియు జనసైనికులు ,శివ శేఖర్,సంజీవ్ రాయుడు, నాగరాజు,వీర మహిళలు జ్యోతి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాల్షియం కార్బైడ్ పండ్ల విక్రయాన్ని నిరోధించండి.!

### -సాంప్రదాయ విధానంలో మగ్గ పెట్టిన మామిడి పండ్లను మాత్రమే విక్రయించండి.

### -జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ -నంద్యాల జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరాముడు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పండ్ల దుకాణాల వ్యాపారులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు, షాషావలి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, డిపిఓ జమ్మివుల్లా, ఎడి మార్కెటింగ్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించి వినియోగదారుల ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అందించేందుకు పండ్ల దుకాణదారులు సహకరించాలని కోరారు. కాల్షియం కార్బైడ్ పండ్లు మాగబెట్టే ప్రక్రియను నిరోధించేందుకు వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. పురపాలక, గ్రామ పంచాయతీలలో ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఈ విధానాన్ని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహజ హార్మోన్ ఎథిలిన్ గ్యాస్ చేయడం ద్వారా మామిడి పండ్లను మాగబెట్టవచ్చన్నారు. ప్రజలకు హాని కలిగించే కాల్షియం కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. కాల్షియం కార్బైడ్ వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శీతల గిడ్డంగిలో ఎథిలిన్ ఉపయోగించి పండ్లు మాగబెట్టే పద్దతులపై వ్యాపారులు, విని యోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అధికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ, మునిసిపల్ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలన్నారు.

## ఉగ్రవాదుల దాడులు లో ప్రాణాలు కోల్పోయిన యాత్రికులకు కొవ్వొత్తుల నివాళి.

### -కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి ఉగ్రదాడి కి పాల్పడిన కారకులను కఠినంగా శిక్షించాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** జమ్మూ కాశ్మీర్లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్యను సిపిఎం పట్టణ కమిటీగా శ్రీనివాస సెంటర్లో కొవ్వొత్తులతో నివాళులు తెలియజేయడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించి ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు వి ఏసురత్నం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి వీరుతో పాటు ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు వెంకట్రావు రంగనాథ్ రామాంజనేయులు షఫీ తోపాటు మరో 40 మందికి పైగా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు బి ఏసురత్నం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగంలు మాట్లాడుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దాడిలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని, వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు, ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకుని శిక్షించాలని, అక్కడ పోలీసులు, భద్రతా దళాలు కేంద్ర ప్రభుత్వ అధీనంలో వున్నాయి. ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడేవారు దేశానికి, ముఖ్యంగా కాశ్మీర్ ప్రజలకు శత్రువులని, పర్యాటకులతో రద్దీగా వుండే ప్రాంతాల్లో సరైన భద్రత లేకపోవడంతో సహా దాడికి సంబంధించిన పలు కోణాల్లో తక్షణమే సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ విషాద సమయంలో ఉగ్రవాద, ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా దేశ ప్రజలకు సిపిఎం బాసటగా నిలబడుతుందని తెలిపారు. చనిపోయిన యాత్రికుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని ఇలాంటి ఘటనలో పునరావడం కాకుండా ప్రతిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# భారతీయుల పై కన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా చర్యలుండాలి.

### నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** నంద్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో 28 మంది అమాయక భారతీయులపై ఉగ్రవాదులు జరిపిన ఉగ్రదాడిని ఖండిస్తూ నిర్వహించిన కోవొత్తుల నిరసన ర్యాలీలో ఎన్ ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం పర్యాటక ప్రదేశంలో అమాయక భారతీయులపై ఉగ్రవాదులు జరిపిన దాడి మన దేశ సార్వభౌమత్వం పై జరిగిన దాడి అని అన్నారు.ఇలాంటి ఘోరమైన ఘటనలు మానవత్వాన్ని చిదిమేస్తున్నాయన్నారు,దేశ భద్రతను అణచివేయాలన్న ఉగ్రవాద శక్తుల ప్రయత్నాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రతి భారతీయుడిపై ఉందన్నారు.ఈ దాడులు మరోసారి పునరావృతం కాకుండా ఉగ్రవాదులకు తగిన గుణ పాఠాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ భద్రతకు సవాళ్లు ఎదురైతే భారతీయులందరూ కుల మత వర్ణ భేద తేడా లేకుండా ఏకమై ఈ ఉగ్రవాద చర్యలను తిప్పి కొట్టాలన్నారు. ఈ ఉగ్ర దాడిలో బలైన 28 మంది భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు.బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారందరికీ భారతదేశ ప్రజలందరూ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రామరాజ్యాన్ని తలపించిన శోభమ్మపాలన.

## చెరిగిపోని అభివృద్ధి సంక్షేమం శోభమ్మ సొంతం.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఏప్రిల్ 24:** ఆళ్లగడ్డ నియోజకవర్గం లో రామ రాజ్యాన్ని తలపించిన భూమా శోభా నాగిరెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం పార్టీలకతీతంగా అందించారని సీనియర్ టిడిపి నేత సూ రామ, టిడిపి స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. దివంగత మహా నాయకురాలు మాజీ శాసనసభ్యురాలు భూమా శోభ నాగిరెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని పెద్దమ్మ మోరీ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శోభమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఆళ్లగడ్డ ప్రజలకు అండదండగా అభివృద్ధి ధ్యేయంగా రామరాజ్యం తలపించేలా ప్రజారంజకంగా పాలన అందించి చెరిగిపోని అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కుల మత పార్టీలకు అతీతంగా తన సొంత కుటుంబంలా భావించి సంక్షేమ పథకాలు అందించారని సూర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య తెలిపారు. భూమా దంపతులను ఆదర్శంగా తీసుకొని నేడు భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ టిసి మెంబర్ కొత్తపేట జిక్రియా కొత్తపేట బి రహిమాన్ ఎం రసూల్ ఎం ఇర్ఫాన్ ఎంబిలాల్ సిహెచ్ నవీన్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## -మరణించిన వారికి ప్రగాఢ నివాళులు... ఏపీటీఎఫ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం గ్రామంలో విహారయాత్రకులపై జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్యగా పరిగణిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బేరి మాధవ స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ దాడి అమాయక మరియు సామాన్య ప్రజల జీవితాలపై అమానవీయ దాడి మాత్రమే కాదని క్రూరమైన హత్య, విహార యాత్రికులను హింసించడం, నాగరికత విలువలపై ప్రత్యక్ష దాడిగా , ఇది మన దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బ చేసే విధంగా ఉందని దీనిని అత్యంత బలమైన పదజాలం తో ఏపీటీఎఫ్ ఖండిస్తుందని తెలిపారు. భారత దేశ ప్రజలమైన మనం శాంతి సంయమనం, ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రావు మాట్లాడుతూ అమాయక ప్రజలపై అమానవీయ దాడిని దేశ ప్రజలు ఐక్యతతో ఉండి తిప్పి కొట్టాలని ఉగ్రదాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. దేశ ప్రజలుగా పౌరులుగా మనమంతా ఐక్యంగా కలిసి దేశ సమగ్రతను ఔనత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బనగానపల్లె డివిజన్ ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జె .వెంకట కృష్ణుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర కౌన్సిలర్లు వి .సుబ్బరాయుడు కె. గోవింద నాయక్, అవుకు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం. పోలియ నాయక్, ఎస్.ఓబులేసు, కొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శి కె. రమేష్, నాయకులు వై. సుంకన్న,కె. శేఖర్, మహమ్మద్ ఖాద్రి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.




# రెండవ రోజు నిరసన చేస్తున్న జనసేన నాయకులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రదాడి కి నిరసనగా నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ సమక్షంలో మౌన దీక్ష చేశారు. దీక్షల లో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాద దాడిలో చనిపోయిన 26 మంది ఆత్మలకు శాంతి కలగాలని కోరారు. ఈ మౌన దీక్షలో రాష్ట్ర రాంచరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి, జనసేన నాయకులు, నాగేష్, సుధా మోహన్ రెడ్డి,సాయి,రాజు,షబ్బీర్, జనార్ధన్,వీర మహిళలు సంఘ జయంతి, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా జిల్లాలో విస్తృత తనిఖీలు.

**-బహిరంగ మద్యపానం చేస్తున్న వారిపై 111 కేసులో నమోదు.-మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందిపై చట్ట ప్రకారం చర్యలు.**

**-మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన 194 వారికి 97640 రూపాయల జరిమాన.**

**-బహిరంగ మద్యపానం,జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 24:**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు విస్తృత తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, పట్టణ/ గ్రామ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా మరియు విస్తృత తనిఖీల ద్వారా 111 మందిపై కేసులు నమోదు చేయడం జరిగింది. నాటు సారా నిర్మూలనలో భాగంగా నాటు సారా విక్రయదారులపై రెండు కేసులు నమోదు చేయడంతో పాటు గ్రామాలలో సారా విక్రయ దారులకు మరియు ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మోటార్ వాహన చట్టాన్ని



ఉల్లంఘించిన 194 మందికి 97640/-రూపాయల జరిమానా విధించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మంది పైన చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే



పోలీసు వారిని సంప్రదించాలని వారు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు అంతేకాక రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు బాల్యవివాహాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగింది. జిల్లాలో ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.





# కే,జీ,బీ,వీ పాఠశాలలో 100% ఉత్తీర్ణత.

## -పది ఫలితాల్లో హవ చాటిన మహిళ లోకం.

**ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఏప్రిల్ 24:** దొర్నిపాడుమండలంలోని అమ్మి రెడ్డి నగర్ గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదివిన 30 మంది బాలికలు పదవ తరగతిపరీక్షలలో అందరూ పాసై 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ఎస్,ఓ




జయమని తెలిపారు. పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించి బాలికలు హవ చాటారు. ఈ సందర్భంగా ఎస్,ఓ మాట్లాడుతూ ఫస్ట్ ర్యాంక్ 514 సెకండ్ 493 థర్డ్ 491 మార్కులు వచ్చినట్లు ఆమె తెలిపారు ,100% ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ఎస్, ఓ ఎం,ఈ,ఓ లు మనోహర్ రెడ్డి రామచంద్రయ్యలు అభినందనలు తెలిపారు.మంచి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామన్నారు పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులుసిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థునులకు ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** ప్రతి ఒక్కరికి ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కల్పించాలన్న జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలోని జూనియర్ కళాశాల లో చదివే వసతి గృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. జిల్లా బిసి సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిని చింతామణి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏవో డాక్టర్ భరత్ కుమార్ విచ్చేసి బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో విపత్కర పరిస్థితులలో చేయవలసిన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమన్నీ రెడ్ క్రాస్ జిల్లా డిఎఫ్ఓ అబ్దుస్ సమీ పర్యవేక్షించారు.




# నంద్యాల జిల్లా విద్యుత్ అధికారి ని కలిసిన

# ఎంవీఆర్పీఎస్ నేత పోయే పులికొండన్న

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:**
నంద్యాల విద్యుత్ సంస్థ జిల్లాఅధికారి ఎస్సీని గురువారం నాడు ఎం వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయపులికొండన్న కలిసి వివరిస్తూ లోకేష్ కన్స్ట్రక్షన్ అనే పేరుతో విద్యుత్ సంస్థలో ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి ఆపరేటర్,అటెండర్,క్లర్క్ పోస్టు కు పోస్టుకు ఓ రేటు పెట్టి కొంతమంది బ్రోకర్లను పెట్టుకొని కర్నూల్ జిల్లా,నంద్యాల జిల్లా,కడప జిల్లా మరియు ఇతర జిల్లాల్లో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ చెప్పిన టైం కు ఉద్యోగం రాకపోతే ,నా ఉద్యోగం సంగతి ఏమిటి అంటే పొంతనలేని సమాధానాలు,ఇంట్లోనే వుండి లేదని చెప్పించుకోవటం,లేదంటే ఇతరులకు డబ్బులిచ్చి బెదిరించడం,ఇంటి చుట్టూ సి సి కెమెరాలు ఉన్నాయి ఎక్కువ మాట్లాడితే మీ మీద కేసులు పెట్టిస్తామని ఇంట్లో తల్లి,భార్య,కూతురు ల ద్వారా కూడా బాధితులను బెదిరిస్తున్న వైనం పై కి వివరించి బాధితులు ఆత్మ హత్యలు చేసుకోకముందే మీ సంస్థలో దుర్గాప్రసాద్ స్థానమ్ ఏమిటి,ఎలా వసూలు చేస్తున్నారు. అని అడుగగా, వెంటనే స్పందిస్తూ అతనికి,ఉద్యోగాల కల్పనకు అసలు సంబంధం లేదని,ఒకవేళ ఏవైనా పోస్టు ఉంటే ప్రకటన ఇస్తామని,కాబట్టి దుర్గాప్రసాద్ (లోకేశ్వర కన్స్ట్రక్షన్) లాంటి వారి మాటలు నమ్మి డబ్బులిచ్చి మోసపోవద్దని,ఏదైనా పోస్టు ఉన్నాయని తెలిస్తే విద్యుత్ అధికారులను సంప్రదించండని,ఇలాంటి మోసగాళ్ల మాటలు వినవద్దని ఒక అధికారిగా నాకే ఉద్యోగులను నియమించుకునే అధికారం లేదని,అది విద్యుత్ బోర్డ్ నిర్ణయం ప్రకారం జరుగుతుందని,మాకే అధికారం లేకపోతే దుర్గాప్రసాద్ లాంటి వ్యక్తులకు ఎలా నమ్మి డబ్బులిస్తున్నారు. దయచేసి మోసపోద్దు,అతను ఇలానే చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,జిల్లా ప్రజలు,నిరుద్యోగులు దురప్రసాద్ మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని వారు తెలిపారు.నంద్యాల జిల్లా విద్యుత్ శాఖఎస్సీని కలిసిన




అనంతరం మీడియాతో ఎంవీఆర్పీఎస్ నేత పులికొండన్న మాట్లాడుతూ ఈ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి 2019 నుండి నాకు తెలిసి ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్నాడని ఇప్పటికి ఒకరికి కూడా ఉపాధి కల్పించలేదని ,గట్టిగా నిలదీస్తే డబ్బులివ్వటం ,అడుగలేని వారైతే బెదిరించడం ఇలా కర్నూల్,నంద్యాల,కడప,అనంతపూర్ జిల్లాల్లో అనేకమంది ఇతని బాధితులు ఉన్నారని,వాల్మీకి కులానికి చెందిన వారు కూడా ఇందులో చాలా మంది ఉన్నారని ,ఇదే వృత్తిగా పెట్టుకొని ఈజిమనికి అలవాటు పడి ,చివరికి డ్రైవర్లను పెట్టుకొని ఆ డ్రైవర్ కు తెలియకుండానే వారి నుండి కూడా డబ్బులు వసూలు చెయ్యటం,వారు విసిగి వేసారి చివరికి డ్రైవర్లకు తెలిపితే వారు డబ్బులకు నిలదీస్తే వాళ్ళను తీసేయటం ఇలా అనేక మంది డ్రైవర్లను కూడా మార్చటం,కర్నూల్ వెళ్లి జ్యోతిమాల్ వెనుక కూర్చొని నిరుద్యోగుల నుండి డబ్బులు తీసుకోవటం రావటం ,ఇలా అనేక మందిని బ్రోకర్ల ద్వారా బుట్టలో వేసుకోవడం నిత్యకృత్యమని,వాట్సప్ గ్రూపులలో చేరటం అధికారులు,విద్యా సంస్థల ను పరిచయం చేసుకోవటం ఉద్యోగాల పేరుతో వారిని వంచించి వాళ్ళద్వారా కూడా వసూలు చేస్తూ,మంత్రి ,ఎంపీ ,ఎమ్మెల్యే ఫొటోలు,పిఏ ల నంబర్లను తీసుకోవటం బాధితుల ముందర వాళ్ళతో మాట్లాడుతున్నట్లు నటించటం,వాళ్ళ సపోర్ట్ నాకుందని,ఇక్కడ,అక్కడ ఆస్తులున్నాయని నమ్మించి బోల్తా కొట్టించటం,చివరికి సొంత బంధువులతో ఇలా అలా లాభాలుంటాయని పెట్టుబడి పెట్టించటం,డబ్బులు అడిగితే బిల్లు పెట్టలేదని ఒకసారి,పెట్టానని,చెక్కులు రాసి ఇవ్వటం,అందులో డబ్బులుండకపోవటం ఇలా జనాలకి నరకం చూపిస్తున్న ఇతని మీద చర్యలు తీసుకొని భాదితులకు న్యాయం చెయ్యాలని, నా బందువులనుండి తీసుకున్న డబ్బులు అడిగితే పరుష పదజాలంతో దూషించటం,ఆధారాలు లేని ఆరోపణలు చేసి,నాకు ప్రాణ రక్షణ కావాలని డ్రామాలాడుతూ తప్పించుకొనే ప్రయత్నం చెయ్యటం ఈ జగత్ కిలాడికి బాగా తెలుసని,ఇలాంటి వ్యక్తిపై నిగా పెట్టి సెల్ ఫోన్ హ్యాండోవర్ మరియు సి సి ఫుటేజ్ తీసుకొని డేటా తీస్తే మొత్తం బయటికి వస్తాయని అధికారులకు విజ్ఞప్తి చేసిన పులికొండన్న.ఈ సమావేశంలో బోయభారతి,నిఖిల్,పరమేష్,శేఖర్,నగేష్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయండి.

**-జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 24:**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందితేనే దేశం అన్ని రంగాలలో అగ్రగామిగా ఉంటుందని ఈ మేరకు సంబంధిత అధికారులందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో 32వ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ బిల్లు 1992 వచ్చినందున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశం అగ్రగామిగా నిలుస్తోందని ఇందుకు సంబంధిత అధికారులందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డి ఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమీఉల్లా, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర.

**-హిందూ ముస్లింల పేరిట మారణ హోమం సృష్టించేందుకు పన్నాగం.**

**-పిసిసి డెలిగేట్ దాసరి చింతలయ్య.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:**



భారత పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిగిన ఘటనలో దాని వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని పిసిసి డెలిగేట్ దాసరి చింతలయ్య మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగినటువంటి టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు.

గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా అస్థిరపర్చాలని కుట్ర కనబడుతుందన్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈరోజు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువుచేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిందన్నారు. “బటేంగే తో కటేంగే” అనేది ఇవాలా నిజం అని యాత్రికులను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. కాబట్టి పాకిస్తాన్ లాంటి శక్తులు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తున్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల అండగా నిలబడాలని ఉగ్రవాదం పోరుపై యావత్ భారతదేశం కలిసికట్టుగా పోరాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## శాస్త్రవేత్త శ్రీగెర్ హర్డ్ డొమాక్ సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 24:**



ఏప్రిల్ 24 న మొదటి సల్ఫా ఔషధాన్ని కనుగొన్న శాస్త్రవేత్త గెర్హార్డ్ డొమాక్ వర్ధంతి సందర్భంగా..డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యం లో మొదటి సల్ఫా ఔషధాన్ని కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ గెర్ హర్డ్ డొమాక్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారుగెర్హార్డ్ డొమాగ్ అక్టోబర్ 30, 1895 జన్మించారు. ఈయన జర్మన్ బ్యాక్టీరియాలజిస్ట్ మరియు రోగనిర్ధారణ శాస్త్రజ్ఞుడు. 1935లో గెర్హార్డ్ డొమాగ్ సల్ఫోనా మైడ్లు ప్రవేశపెట్టారు. ఇవన్నీ సల్ఫానిలమైడ్ సమ్మేళనానికి సంబంధించినవి. అనేక బ్యాక్టీరియా వ్యాధులకు మొదటి విజయవంతమైన చికిత్సలను అందించాయి. అలాగే వారు యాంటీబయాటిక్స్‌కు ఆద్యులుగా నిరూపించబడ్డారు. ఈయన నోబెల్ ప్రియోలజీ అవార్డును అందుకున్నాడు. డోమాగ్ ఏప్రిల్ 24, 1964 స్వర్గస్తులైనారు.ఈలాంటి మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణ కోసం చర్యలు.!

**-ప్రతినెల జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన సమీక్ష సమావేశాలు.**

**-ఆక్రమణల తొలగింపు కోసం కార్యాచరణ.**

**-వక్ఫ్ బోర్డు కార్యకలాపాలను సమీక్షించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 24:**

రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం పటిష్టమైన కార్యాచరణ చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశ భవనంలో వక్ఫ్ బోర్డు కార్యకలాపాలను మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి. శ్రీధర్ తో కలిసి మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్షించారు.వక్ఫ్ చట్టానికి కొత్త సవరణల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల లీజు ప్రక్రియ, అద్దెల పెంపు, తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు తదితర అంశాలపై అధికారులు, సిబ్బందితో మంత్రి ఫరూక్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీల సంక్షేమానికి ఇచ్చిన అత్యధిక ప్రాధాన్యత ను వివరించారు. రాష్ట్రంలో వేలాది మసీదులు, ఈద్గాలు, ఖబరస్తాన్ల అభివృద్ధికి ఇచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ వినియోగం తో గ్రామస్థాయి నుంచి నగర స్థాయి వరకు జరిగిన సంక్షేమం, నిధుల ఖర్చు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటినుండి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ప్రతినెలా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణ సమావేశాలు జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ప్రతి నెలా జరిగేలా, వక్ఫ్ ఆస్తుల ఆక్రమణల తొలగింపు అంశాన్ని రెవిన్యూ కాన్ఫరెన్సుల్లో చేర్చి ప్రతినెల కలెక్టర్లు సమీక్షించి చర్యలు తీసుకొనేలా చూడాల్సిందిగా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ ను మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, కార్యాలయ సిబ్బంది, వక్ఫ్ సర్వే జాయింట్ కమిషనర్,అన్ని జిల్లాల వక్ఫ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు అనుసంధానంగా నిధులను సమర్ధవంతంగా రాబట్టుకునేందుకు కృషి చేస్తామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో ఇంటర్ మినిస్టీరియల్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్( ఇంపాక్ట్) బృందంతో తో మంత్రి ఫరూక్ భేటీ అయ్యారు.ఇంపాక్ట్ ఫౌండర్ నాగ శ్రవణ్, సీనియర్ అసోసియేట్ సభ్యులు శ్రేయన్ శెట్టి, దివినితి కొఠారి, డి.యతీన్ లతో కేంద్ర నిధులు రాబట్టుకోవడంపై మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి. శ్రీధర్, న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి లతో కలిసి మంత్రి చర్చించారు. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం( పీఎంజేవికే), ప్రధానమంత్రి విరాసత్ కా సంవర్ధన్( పీఎం వికాస్ ), స్కాలర్ షిప్ లు, జాతీయ మైనార్టీల అభివృద్ధి మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్ఎండిఎఫ్ సి ), ఏఎల్ టి, న్యాయశాఖకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన పథకాలు, కేంద్రం నుంచి నిధులు రాబట్టే విషయాలపై ఇంపాక్ట్ బృందంతో చర్చించారు. మైనారిటీ, న్యాయశాఖ కు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా ఆయా శాఖల కార్యదర్శులు శ్రీధర్, ప్రతిభా దేవి లను మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఇంపాక్ట్ ఏపీ సభ్యులను కేంద్ర నిధుల కేటాయింపుకు సహకరించాలని మంత్రి ఫరూక్ కోరారు.

# మలేరియా పై ప్రజల్లో అవగాహణ అవసరం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 24:** ఏప్రిల్ 25 న ప్రపంచ మలేరియా నివారణదినోత్సవం సందర్భంగా డోన్ పట్టణం మలేరియా దోమకాటు వలన వచ్చే వ్యాధి.ఎనాఫిలిస్ జాతికి చెందిన ఆడ దోమ కాటుతో ఈ వ్యాధి వస్తుంది. మలేరియా వ్యాధి తీవ్రమైన చలిజ్వరం, వణుకుతో మొదలై, సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోకపోతే చివరికి మెదడుకు, ఇతర శరీరావయవాలకు సోకి రోగిని తీవ్ర ఇబ్బందికి గురి చేస్తుంది. ఈ వ్యాధి ఎక్కువగా పారిశుధ్యలోపం, సరైన ఆరోగ్యకర జీవన పరిస్థితులు లేక పోవడం వంటి కారణాల వల్ల మలేరియా విజృంభిస్తోంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పెర్కోన్నారు.ఈ వ్యాధిలో ముఖ్యంగా తీవ్రమైన జ్వరం, చలి, వణుకు, వాంతులు, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కన్పించిన వెంటనే ఏ మాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి ఉచితంగా పరిక్షలు చేసి వైద్యం అందిస్తారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

కావున ప్రజలందరు అవగాహణతో తోటి వారికి బంధుమిత్రులకు సలహా ఇచ్చి ప్రభుత్వ వైద్యశాల యందు చికిత్స చేయించి మలేరియా వ్యాధిని నిర్మూలిద్దామని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారుదోమల నివారణకు కొన్ని జాగ్రత్తలు దోమల నిర్మూలనతో మలేరియా వ్యాప్తిని నివారించవచ్చు.దోమల నివారణకై అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలి. పరిసరాలను వీలైనంత వరకూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. కాబట్టి నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటీలేటర్లకు నెట్ అమర్చుకోవాలి. దోమలు ఉన్నాయనుకున్నపుడు క్రిమి సంహారక మందులు చల్లాలి. దోమతెరలను ఉపయోగించాలి.పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి. మొక్కల కుండీలు, పూల కుండీలలో నీళ్లు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తు ఉండాలి. వాటిలో నీళ్లు తీయడంలో అశ్రద్ధ చేస్తే ఆ నీటిలో దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూత పెట్టుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# ఉగ్రవాదం సమూలంగా అంతరించాలి.

**-ఎన్ ఎండి ఫరూక్, న్యాయ మరియు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి.**




**ఆంధ్ర ప్రగతి విజయవాడ ఏప్రిల్ 24:**

విజయవాడ సిద్ధార్థ కాలేజీ సర్కిల్ వద్ద ఉన్న మదర్ తెరిసా విగ్రహం వద్ద జమ్మూకశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిర్వహించిన కొవ్వొత్తుల నిరసన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్ మరియు అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు మరియు స్థానికులపై జరిగిన దారుణమైన, పిరికిపంద ఉగ్రదాడిని నేను తీవ్రంగా ఖండిస్తునని అన్నారు.

ఈ అమానవీయ చర్యలో 28 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, అనేకమంది గాయపడటం మన దేశం ఎదుర్కొన్న అత్యంత దుర్మార్గమైన ఘటనల్లో ఒకటి. ఇది మానవత్వంపై, శాంతిపై, మరియు కాశ్మీరీ ఆతిథ్య సంస్కృతిపై జరిగిన దాడి అని అన్నారు.బాధితుల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను.ఈ దాడికి పాల్పడ్డ వారిని తప్పనిసరిగా శిక్షించాలి.ఇలాంటి హింసకు నాగరిక సమాజంలో ఎలాంటి స్థానం లేదన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో యావత్తు భారతదేశ ప్రజలు పూర్తి సంఘీభావంతో నిలుస్తారని ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, విజయవాడ నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దిరెడ్డి ముఖ్య అనుచరుడు మాధవరెడ్డి అరెస్టు

**తిరుపతి సీఐడీ ఆఫీసుకు తరలింపు -మదనపల్లె ఫైళ్ల దహనం కేసులో సీఐడీ దూకుడు -9 నెలలుగా ముందస్తు బెయిల్‌పై ఉన్న మాధవరెడ్డి**

తిరుపతి ఏప్రిల్ 24ఆంధ్ర ప్రగతి:

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు మాధవరెడ్డిని గురువారం సాయంత్రం సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండల పరిధిలోని తన ఫాంహౌసలో ఉండగా.. ఆయన్ను అదుపులోకి తీసుకుని తిరుపతి సీఐడీ కార్యాలయానికి తరలించారు. గత ఏడాది జూలై 21వ తేదీ రాత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైళ్లు కాలిపోయాయి. వైసీపీ హయాంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిధిలో పెద్దిరెడ్డి, ఆయన అనుచరులు అనేక భూఅక్రమాలకు పాల్పడ్డారని, ప్రభుత్వం మారాక ఈ అక్రమాలు వెలుగులోకి రాకుండా చేసేందుకే.. ఫైళ్లను దహనం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనకు మాధవరెడ్డిని సూత్రధారిగా పేర్కొంటూ మదనపల్లె వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు(క్రైమ్ నంబరు 138/2024) నమోదైంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించిన సీఐడీ పోలీసులు బస్తాలకొద్దీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత మాధవరెడ్డి పోలీసులకు చిక్కకుండా.. అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొంతకాలం తర్వాత హైకోర్టులో ముందస్తు బెయిల్ పొందారు. 9 నెలలుగా ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ఆ బెయిల్‌ను దర్యాప్తు బృందం తాజాగా రద్దు చేయించింది. తిరుపతి సీఐడీ డీఎస్పీ కొండయ్యనాయుడు, సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ఎవరూ ఊహించని విధంగా రొంపిచర్లలోని ఫాంహౌసలో గురువారం సాయంత్రం మాధవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ కేసులో మూడు నెలల క్రితం సబ్‌కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌తేజ్‌ను అరెస్టు చేశారు. మరో నిందితుడైన పూర్వపు ఆర్డీవో మురళి ఏసీబీ అదుపులో ఉన్నారు. మాధవరెడ్డి పట్టుబడడంతో త్వరలో మరిన్ని పెద్దతలకాయలను సీఐడీ పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని.. పెద్దిరెడ్డితో పాటు ఆయన కుమారుడు, ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన సోదరుడు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డిని అదుపులోకి తీసుకోవచ్చని అంటున్నారు. మదనపల్లెకు చెందిన కొందరు కీలక వైసీపీ నాయకులు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు చెబుతున్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం వంకమద్దికి చెందిన మాధవరెడ్డి వ్యవసాయం చేసుకునేవారు. 1985లో మదనపల్లె వచ్చి వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆనాటి మంత్రి పెద్దిరెడ్డి వద్ద చేరారు. మదనపల్లె, పుంగనూరు, పీలేరు, రొంపిచెర్ల తదితర ప్రాంతాల్లో ఖరీదైన భూములు కబ్జా చేయడం, అడ్డొచ్చిన వారిని బెదిరించడం, తప్పుడు కేసులు బనాయించే వారన్న ఆరోపణలున్నాయి. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక.. తమ భూ కుంభకోణాలు బయటకు వస్తాయని కొందరు రెవెన్యూ అధికారులు, వైసీపీ నేతలు, మాజీ మంత్రి అనుచరులతో కలిసి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైళ్ల దహనానికి మాధవరెడ్డి పాల్పడ్డారని పోలీసులు అంటున్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పాక్‌ను ఒంటిరిని చేసేలా మద్దతును కూడగడుతున్న భారత్




పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి.. దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు.. ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన నాన్ గ్రాటా' నోట్‌ను జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటాగా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనితో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి భారతదేశం తన సైనిక సలహాదారులను సైతం వెనక్కి పిలువనున్నది. అట్టారి చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. చెల్లుబాటు అయ్యే పత్రాలతో ఈ మార్గం ద్వారా ఇప్పటికే భారతదేశంలోకి ప్రవేశించిన వారు మే 1, 2025 నాటికి అదే మార్గం ద్వారా తిరిగి రావాలని సూచించింది. పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేయాలని కూడా భారతదేశం నిర్ణయించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు ఇకపై భారత్‌లో ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వరు. వీసా స్కీమ్ కింద భారతదేశంలో ఉన్న పాకిస్తానీ పౌరులు 48 గంటల్లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది.

## భయానక అనుభవం.. ఉగ్ర దాడి నుంచి ఆ బృందం ఎలా తప్పించుకుందంటే?



**శ్రీనగర్:** అందాల కశ్మీరంలో పర్యాటకులపై తూటాల వర్షం కురిసింది. వారిపై ఉగ్ర ముష్కరులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాంలోని బైసారన్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ దారుణానికి 26 మంది పర్యాటకులు బలయ్యారు. 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులున్నారు. వారిలో ఒకరు నేపాలీ కాగా మరొకరిది యూఏఈ. మరో ఇద్దరు స్థానికులు కాగా మిగతావారు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, యూపీ, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు. వారిలో కేరళ రాష్ట్రానికి చెందిన ఓ బృందం ఉగ్రదాడి నుంచి తృటిలో తప్పించుకుంది. కేరళ నుంచి చిన్నారి సహా దాదాపు 23 మంది కశ్మీర్ పర్యటనకు వచ్చారు. వాళ్లంతా బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వెళ్లారు. అయితే, టూరిస్ట్ స్పాట్‌కు వెళ్లాలంటే గుర్రంపైన వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారు గుర్రపు స్వారీ ఖరీదు అధికంగా ఉండటంతో వేరే ప్రదేశానికి ట్యాక్సీ మాట్లాడుకుని వెళ్లిపోయారు. దీంతో ఈ దాడి నుంచి తృటిలో ప్రాణాలతో పడ్డారు. వేరే ప్రదేశానికి వెళ్తున్న టైంలో తమకు కొన్ని భారీ శబ్దాలు వినిపించాయని.. దుకాణాలు మూసివేస్తున్నారని.. ప్రజలు కూడా పారిపోతున్నారని ఆ పర్యాటకులు వివరించారు. అక్కడ ఏం జరుగుతోందో తమకు అర్థంకాలేదన్నారు. మేము అందమైన ప్రదేశానికి తీసుకెళ్లమని తమ గైడ్‌ను అడిగామని.. బతికి ఉండాలనుకుంటున్నారా..? లేదా..? అని. ట్యాక్సీ అతను సరాసరి తామున్న హోటల్ వద్దకు తీసుకెళ్లాడన్నారు. టీవీలో వార్తలు చూసిన తర్వాత అక్కడ ఉగ్రదాడి జరిందని.. గుర్రపు స్వారీకి వెళ్లి ఉంటే తమ పరిస్థితి ఎలా ఉండేదోనంటూ భయంకరమైన అనుభవాన్ని వివరించారు.

### ఇక భారత్ విడిచి వెళ్లాల్సిందే



**న్యూఢిల్లీ :** భారత్‌లోని పాక్ పౌరులకు కేంద్ర మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. దేశంలో ఉన్న పాక్ దేశస్తులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని సూచించింది. జమ్మూకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని, సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశంపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బుధవారం సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ తీసుకున్న ఐదు సంచలన నిర్ణయాల అమలుకు భారత్ వడివడిగా అడుగువేస్తోంది. వేగంగా చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గురువారం పాక్ పౌరులకు జారీ చేసిన అన్నీ వీసాలను భారత్ రద్దు చేసింది. వాటిలో వైద్య వీసాలు కూడా ఉన్నాయి. పాకిస్తానీలకు వీసా సేవలను నిలిపివేసింది. కొద్ది సేపటిక్రితం విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులకు చెల్లుబాటయ్యే అన్నీ వీసాలను ఏప్రిల్ 27 రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఆ దేశ పౌరులకు జారీ చేసిన అన్నీ వైద్య వీసాలు ఏప్రిల్ 29 మంగళవారం వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. సవరించిన సమయపాలన ఆధారంగా ప్రస్తుతం భారతదేశంలో ఉన్న అన్ని పాకిస్తానీలు వారి వీసాల గడువు ముగిసేలోపు వెళ్లిపోవాలని పేర్కొంది.

## పాకిస్తాన్ వెన్నులో వణుకు!

### భారత్ సర్జికల్ స్ట్రయిక్స్ చేస్తుందేమోనని మిస్సైల్స్ టెస్ట్‌కు ఆదేశాలు..!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉప్రకమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24-25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీ తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్తాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్తాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్తాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్సైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్తాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్తాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడి ఘటనకు పాల్పడిన వారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి. పాకిస్తాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్తాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహరించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశాలున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఏఆర్సీ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపత్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.

### ఇంగ్లీష్‌లోనూ మోదీ హెచ్చరిక



**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు తెలుస్తోంది. 'ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' (ప్రతి ఒక్క ఉగ్రవాదిని, వారికి మద్దతుగా నిలిచేవారిని భారత్ గుర్తించి, వెంటాడి, శిక్షిస్తుంది) అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. "ఈ రోజు బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది" అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడ్డారు. సైనిక దుస్తుల్లో వచ్చి.. పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

### నేనేమీ మాట్లాడలేను.. ఒంటరిగా వదిలేయండి

**హైదరాబాద్ ఐబీ ఆఫీసర్ తండ్రి కన్నీటి వేదన**



జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతనాగ్ జిల్లా పెహల్గాం పట్టణ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం పర్యాటకులే లక్ష్యంగా చేసిన దాడిలో 26 మంది పర్యాటకులు అసువులు బాసారు. పెహల్గాంలోని బైసరాన్‌కు విహార యాత్రలోభాగంగా , ప్రకృతి అందాలను వీక్షిస్తున్న తరుణంలో ఉగ్రమూకలు వారిపై దాడికి తెగబడ్డారు. దాంతో ఆ ఆనంద క్షణాలు కాస్తా విషాదంగా మారిపోయాయి. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ కుమారుడు ఉన్నారు. ఐబీ(ఇంటెలిజెన్సీ బ్యూరో) ఆఫీసర్ గా హైదరాబాద్ లో విధులు నిర్వర్తిస్తున్న మనీష్ రంజాన్.. ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు విడిచాడు. రంజాన్ మృతదేహం బుధవారం స్వస్థలానికి చేరుకున్న తరుణంలో ఆయన తండ్రి మంగ్లేస్ మిశ్రా కన్నీటి పర్యంతమయ్యారు. కుమారుడి మృతదేహాన్ని చూస్తూ కృంగిపోయారు. ఈ క్రమంలోనే జాతీయ మీడియా ఆయన్ని పలకరించగా తాను మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నానని, ఒంటరిగా ఉన్నానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. 'నన్ను ఒంటరిగా వదిలేయండి. నేనే మాట్లాడలేను. కశ్మీర్ కు నవ్వుతూ వెళ్లాడు నా కుమారుడు రంజన్. ప్రతీరోజూ మాకు కాల్ చేసి మా ఆరోగ్యం గురించి అడిగేవాడు.. జాగ్రత్తలు చెప్పేవాడు. తాను అసువులు బాసిన చివరి రోజు కూడా మాకు కాల్ చేశాడు. అంతకుముందే మా కాల్ చేసి మాట్లాడిన నా కుమారుడు ఇలా వస్తాడని అనుకోలేదు' అంటూ కన్నీటి వేదనతో చెప్పారు.

### ఆయుధాలతో శ్రీనగర్‌లోకి విదేశీయులు.. ఆధారాలు ఉన్నాయన్న పాకిస్థాన్




**న్యూఢిల్లీ:** పెహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ సర్కారు స్పందించింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు. శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పీఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు.

# ఇషాన్ కిషన్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య ఉప్పల్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఔటవ్వకుండానే వెనుదిరగడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆటగాళ్లు అప్పీల్ చేయకుండానే.. అంపైర్ తన నిర్ణయాన్ని ప్రకటించక ముందే ఇషాన్ కిషన్ పెవిలియన్ బాట పట్టడం అనేక సందేహాలకు దారి తీసింది. ఈ ఘటనపై సన్‌రైజర్స్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇషాన్ కిషన్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని, ముంబై ఇండియన్స్ అధినేత ముఖేష్ అంబానీ తన పలుకుబడితో ఆటగాళ్లతో పాటు అంపైర్లను కొనేసాడని, ఐపీఎల్ మొత్తం ఫిక్సింగ్, స్క్రిప్ట్ ప్రకారమే జరుగుతుందని కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇంకొందరైతే ఐపీఎల్‌ను ఎవరూ చూడవద్దని కూడా హితవు పలుకుతున్నారు.దీపక్ చాహర్ వేసిన వేసిన మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ తొలి బంతిని ఇషాన్ కిషన్ లెగ్ సైడ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బ్యాట్‌ను మిస్సైన బంతి కీపర్ చేతిలో పడింది. ఆ వెంటనే ఇషాన్ కిషన్ క్రీజును వదిలాడు. వైడ్ ఇచ్చేందుకు సిద్దమైన అంపైర్ వినోద్.. ఇషాన్ కిషన్ క్రీజును వీడటం చూసి తన నిర్ణయాన్ని మార్చుకొని ఔటిచ్చాడు. ముంబై వికెట్ కీపర్, బౌలర్లు అప్పీల్ చేయలేదు. బంతి బ్యాట్‌కు తాకిందని పొరబడిన ఇషాన్.. ఇవేవి పట్టించుకోకుండా క్రీజును వీడాడు. కానీ రిప్లేలో బంతి బ్యాట్‌కు తాకలేదని స్పష్టమైంది. దాంతో వివాదం చెలరేగింది.క్రీడా స్ఫూర్తిని చాటాలనే అత్యుత్సాహంతో ఇషాన్ కిషన్ ఘోర తప్పిదం చేశాడు. అయితే ఆటగాళ్లు అప్పీల్ చేయకుండానే అంపైర్ ఎలా ఔటిచ్చాడని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కానీ కీపర్, బౌలర్ అప్పీల్ చేయకపోయినా ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అప్పీల్ చేశాడు. ఈ మ్యాచ్ హైలైట్స్ చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోంది.

## మరో ఉత్కంఠభరిత మ్యాచ్‌లో రాజస్తాన్ బోల్తా..

# బెంగళూరు విజయం



%మరో ఉత్కంఠభరిత మ్యాచ్‌లో రాజస్తాన్ బోల్తా పడింది. ఎప్పటిలాగానే ఒత్తిడి తలొగ్గి పరాజయం పాలైంది. చివరి వరకు పోరాడి ఓడిపోవడం రాజస్తాన్‌కు వరుసగా ఇది మూడోసారి. ఇక, ఎట్టకేలకు స్వంత మైదానం అయిన బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెరిసింది. ఈ సీజన్‌లో స్వంత మైదానంలో ఆర్సీబీకి ఇదే తొలి విజయం. కింగ్ కోహ్లీ (70) మరోసారి చెలరేగడంతో పాటు దేవ్‌దత్ పడిక్కళ్ (50) హాఫ్ సెంచరీ చేయడంతో ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. రాజస్తాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగులు మాత్రమే చేయగలిగింది.

టాస్ గెలిచిన ఆర్‌ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆర్సీబీ బ్యాటింగ్‌కు దిగింది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడంతో ఆర్సీబీ బ్యాటర్లు చెలరేగారు. కోహ్లీతో పాటు ఫిల్ సాల్ట్ (26) కూడా వేగంగా ఆడి తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. హసరంగా బౌలింగ్‌లో సాల్ట్ అవుట్ అయిన తర్వాత వచ్చిన పడిక్కళ్ (50) హాఫ్ సెంచరీ చేశాడు. కోహ్లీ, పడిక్కళ్ రెండో వికెట్‌కు 95 పరుగులు జోడించారు. వేగంగా ఆడే క్రమంలో ఆర్చర్ బౌలింగ్‌లో కోహ్లీ అవుటైన తర్వాత టిమ్ డేవిడ్ క్రీజులోకి వచ్చాడు. ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. 206 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌ఆర్‌కు అద్భుత ఆరంభం లభించింది. యశస్వి జైస్వాల్ (49) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వైభవ్ సూర్యవంశీ (16) తో కలిసి తొలి వికెట్‌కు 52 పరుగులు జోడించాడు. వీరిద్దరూ అవుట్ అయిన తర్వాత నితీష్ రాణా (28), రియాన్ పరాగ్ (22) నెమ్మదిగా ఆడారు. ఆ తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ (47) మ్యాచ్‌ను గెలిపించే ప్రయత్నం చేశాడు. అయితే ఒత్తిడికి లోనై అవుట్ అయ్యాడు. 19వ ఓవర్ వేసిన ఆర్సీబీ బౌలర్ హాజెల్‌వుడ్ మ్యాచ్‌ను ఆర్‌ఆర్‌కు దూరం చేశాడు. దీంతో ఆర్‌ఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 194 పరుగులు మాత్రమే చేయగలిగింది.



## చంపేస్తామంటూ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్



టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుంచి లైఫ్ థ్రెట్ మెయిల్ వచ్చింది. నిన్ను చంపేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ పేరుతో మెయిల్ పంపించారు. దీనిపై గంభీర్ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని గౌతమ్ గంభీర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపి, భారతదేశం ఈ దారుణమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో మృతుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారంతా ఇంతకింత అనుభవించాల్సి ఉంటుందని భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని రాశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఈ దాడికి లష్కర్-ఎ-తైయబా ప్రాక్సీ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. అయితే, పాకిస్థాన పాత్ర బహిర్గతమైన తరువాత కూడా ఈ ఉగ్రవాద దాడిలో తనకు ఎలాంటి పాత్ర లేదని చెబుతోంది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ దాడిలో తమకు ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నారు. విచారణ కోసం వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నేడు అనగా ఏప్రిల్ 24న జరుగుతోంది.ఈ ప్రకటనను పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో పోస్టు చేశారు, ఇందులో జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ఆయన తెలిపారు. ఆయన ఇల్లా రాశారు, "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా నేడు సాయంత్రం ఏప్రిల్ 24 గురువారం ఉదయం జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు."

## పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడబోం



న్యూఢిల్లీ: ఉగ్ర దేశం పాకిస్థాన్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడేది లేదని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మరోసారి ఉద్ఘాటించాడు. పహల్గాంలో పర్యాటకుల ఊచకోత నేపథ్యంలో శుక్లా తీవ్రంగా స్పందించాడు. ప్రభుత్వ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటామన్నాడు. 2012-13 తర్వాత పాక్‌తో భారత్ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడడంలేదు. ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రమే ఇరుజట్లూ తలపడుతున్నాయి.



## జట్టులోకి సంజూ శాంసన్ ?

సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజు శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేదని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్లు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోను కూడా సంజూ శాంసన్ తో ఉంచామని తద్వారా అతడినికి చికిత్స జరుగుతోందన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.



## అనిమేష్, చిత్రవేల్ జాతీయ రికార్డులు



ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ కోచి: ఒడిశా స్ప్రింటర్ అనిమేష్ కుజుర్ పురుషుల 200 మీ. రేస్‌లో, ట్రిపుల్ జంప్ స్టార్ ప్రవీణ్ చిత్రవేల్ కొత్త జాతీయ రికార్డులతో భళా అనిపించారు. గురువారం ముగిసిన ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప 200 మీ. పరుగులో 21 ఏళ్ల కుజుర్ 20.40 సెకన్ల రికార్డ్ టైమింగ్‌తో గమ్యాన్ని చేరి స్వర్ణం సాధించాడు. ఇక ట్రిపుల్ జంప్‌లో చిత్రవేల్ తన పేరిటే ఉన్న 17.37 మీటర్ల జాతీయ రికార్డును సమం చేసి పసిడి పతకం కొల్లగొట్టాడు. ఈ క్రమంలో 17.22 మీటర్ల ప్రపంచ చాంపియన్‌షిప్స్ నిర్దేశిత దూరాన్ని అతడు అధిగమించాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నేను పక్కా భారత్ మూలాలున్న వ్యక్తినే

## ప్రభాస్ మూవీ హీరోయిన్ ఇమాన్వీ స్పష్టం




కాశ్మీర్‌లోజరిగిన మారణకాండ మీద ఆగ్రహావేషాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ నటీనటులను మన సినిమాల్లో నటింపజేయకూడదంటూ ఒక డిమాండ్ వినిపిస్తోంది. అందులో ముఖ్యంగా ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా మీద ఆ ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇమాన్వీ పాకిస్తాన్ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమె తండ్రి గతంలో పాకిస్తాన్ మిలిటరీలో పనిచేశారని, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన ఆమె ప్రభాస్ హీరోయిన్‌గా నటిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఘటన మీద ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. జరిగిన దారుణం గురించి స్పందిస్తూ, కాశ్మీర్ ఘటనలో బాధితులైన వారందరికీ ఆమె సంతాపం వ్యక్తం చేసింది. ఇలాంటి వైలెన్స్ ను తాను ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే, తన ఫ్యామిలీ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి స్పందిస్తూ, 'మా కుటుంబం నుంచి ఎవరికీ పాకిస్తాన్ మిలిటరీతో సంబంధం లేదు. ఈ విషయం ఎలా పుట్టుకొచ్చిందో తెలియదు, కానీ ఈ విషయం సహా ఎన్నో విషయాలు నా గురించి తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయి. ఇంకా బాధించే విషయం ఏమిటంటే, బాధ్యత కలిగిన జర్నలిస్టులు, మీడియా అవుట్‌లెట్‌లు కూడా సోషల్ మీడియాని ఫాలో అవుతున్నారు కానీ నిజానిజాలు ఖరారు చేసుకుని స్పందించడం లేదు. నేను ఒక ప్రౌడ్ ఇండియన్-అమెరికన్. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడతాను. మా తల్లిదండ్రులు యూత్‌లో ఉన్నప్పుడే అమెరికాలోని లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాకి షిఫ్ట్ అయ్యారు. వారు అమెరికా పౌరులయ్యారు. అమెరికాలో నా యూనివర్సిటీ- ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్‌గా మారాలని అనుకున్నాను. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నాకు వచ్చిన అవకాశాలకు నేను చాలా కృతజ్ఞురాలిని. ఖచ్చితంగా నేను భారత మూలాలు ఉన్న వ్యక్తిని. దయచేసి ఈ విషయంలో నన్ను బ్యాడ్ చేయకండి అంటూ ఆమె చెప్పుకొచ్చింది.

# విమర్శకులూ.. నా కుటుంబ సభ్యులే

## : ఎఆర్ రెహ్మాన్




ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ గతేడాది తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారం తో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. అయితే తాను విడాకుల ప్రకటించిన అనంతరం తనపై సోషల్ మీడియాలో చాలా విమర్శలు వచ్చాయని రెహమాన్ చెప్పుకోచ్చాడు. కానీ ఈ విమర్శలు తన కుటుంబసభ్యులే చేశారని అనుకుంటానని తెలిపాడు. సెలబ్రిటీల జీవితాల గురించి అందరూ తెలుసు కోవాలనుకుంటారు. వారి జీవితంలో ఏం జరుగుతుందో గమనిస్తారు, విమర్శిస్తారు. విమర్శల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. నేనూ అంతే. నా గురించి తప్పుగా మాట్లాడేవారిని కూడా నా కుటుంబ సభ్యుల్లాగే భావిస్తాను. నేను ఒకరి కుటుంబం గురించి తప్పుగా మాట్లాడితే.. రేపు నా కుటుంబం గురించి ఎవరో తప్పుగా మాట్లాడుతారు. మన ఇండియన్ కల్చర్ ప్రకారం.. ఎవరూ అనవసరమైన విషయాలు మాట్లాడకూడదు, ఎందుకంటే ప్రతి ఒక్కరికీ సోదరి, భార్య, తల్లి ఉంటారు. ఎవరైనా బాధాకరమైన మాటలు అన్నప్పుడు, నేను, 'దేవుడా, వారిని క్షమించి, సన్మార్గంలో నడిపించు' అని రెహమాన్ చెప్పుకోచ్చాడు.

# గోపిచంద్ - 'సాహసం' కాంబినేషన్లో మరొకటి



డిఫరెంట్ కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ట్రాక్ లో దూసుకెళ్తున్న శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మరో కొత్త ప్రాజెక్ట్‌ను లాంఛనంగా ప్రారంభించింది. ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సంస్థ ఓ మాస్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాను హ్యాండ్సమ్ హీరో గోపిచంద్‌తో కలిసి తెరకెక్కించనుంది. గతంలో వీరిద్దరూ కలిసి 'సాహసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు.ఇప్పుడు అదే కాంబినేషన్లో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కొత్త చిత్రానికి కుమార్ సాయి అనే యువ దర్శకుడు మెగాఫోన్ పడుతున్నాడు. ఇదే ఆయనకు తొలి సినిమా కావడం విశేషం. అలాగే 'సాహసం' సినిమాకు కెమెరామెన్‌గా పనిచేసిన షామ్‌దత్ ఈ సినిమాకు కూడా పనిచేయనుండడం విశేషం. ఈ చిత్రం ప్రారంభోత్సవం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా జరిగింది.సినిమాను అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందించేందుకు నిర్మాతలు సన్నద్ధమవుతున్నారు. గోపిచంద్ సరసన మలయాళ బ్యూటీ మీనాక్షి దినేశ్ కథానాయికగా నటించనున్నారు. ఆమెకు ఇది తొలి తెలుగు సినిమా కావడం విశేషం. గోపిచంద్ పవర్‌ఫుల్ యాక్షన్‌తో పాటు, ఇంటెన్స్ డైలాగ్స్, కథనంలో మిస్టరీ అంశాలు ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని మేకర్స్ తెలిపారు.శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తుండగా, బాపినీడు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుంది. కథ, కథనం, సాంకేతిక నిపుణులతో ఈ సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేసింది. గోపిచంద్ కెరీర్‌లో మరో బిగ్ హిట్ గా నిలిచేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే మిగతా నటీనటులు, సాంకేతిక బృంద వివరాలు ప్రకటించనున్నారు.ప్రస్తుతం గోపిచంద్ ఘాజి దర్శకుడు సంకల్ప్ రెడ్డితో ఒక సినిమా చేస్తున్నాడు. అలాగే రాధేశ్యామ్ దర్శకుడు రాధాకృష్ణతో కూడా ఒక సినిమా చర్చల్లో ఉంది. ఇలా వరుస ప్రాజెక్టులతో గోపిచంద్ మరోసారి మంచి కమర్షియల్ హిట్ కోసం సిద్ధమవుతున్నాడు. ఇక 'సాహసం' కాంబినేషన్లో ఈ కొత్త చిత్రం ఏమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.



# ప్రభాస్ సినిమా వల్లే 'రెట్రో' ఛాన్స్..!

టాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించడం ద్వారా టాప్ స్టార్ హీరోయిన్‌గా కొన్నాళ్లు వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఒక్కసారిగా ఆఫర్లు కోల్పోయింది. తెలుగులో ఈమె నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ నిరాశ పరచడంతో పాటు, అందరు హీరోలతో సినిమాల్లో నటించడంతో స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దాదాపుగా కరువు అయ్యాయి. దాంతో ఈమె హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది. అక్కడ లక్కీగా తెలుగులో చేసిన సినిమాల కారణంగా ఆఫర్లు బాగానే వచ్చాయి. హిందీలో ఈమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అయినా కూడా వరుస ఆఫర్లు వస్తున్నాయి. తాజాగా ఈమె రెట్రో సినిమాలో నటించింది. సూర్య హీరోగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన 'రెట్రో' సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డే నటించింది. ఆ సినిమాలోని పూజా హెగ్డే లుక్‌కి మంచి స్పందన లభించింది. టీజర్ మొదలుకుని ప్రతి ప్రమోషన్ వీడియో, పోస్టర్‌లో పూజా హెగ్డే లుక్‌కి మంచి మార్కులు పడ్డాయి. ఈ సినిమా పై పాజిటివ్ బజ్ ఉన్న నేపథ్యంలో పూజా హెగ్డే కోలీవుడ్‌లో సూపర్ హిట్ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. పూజా హెగ్డే ప్రస్తుతం చేస్తున్న సినిమాల అన్నింటిలోకి ఈ సినిమాపై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆమె కూడా ఈ సినిమా విజయం పట్ల నమ్మకంగా ఉంది. మే 1న విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా పూజా హెగ్డే ఒక ఇంటర్వ్యూలో పాల్గొంది.

# శ్రీదేవిని బాగా ఆరాధించాను

తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాని ఎప్పుడూ ముందుంటారు. ఆయన నటించిన తాజా సినిమా 'హిట్ 3'. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా గడపుతున్నారు నాని. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన హీరోయిన్ గురించి చెప్పారు. శ్రీదేవి అంటే ఎంతో ఇష్టం. ఆమెను ఆరాధించాను. 'క్షణ క్షణం' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. లక్షల సార్లు చూడగలిగిన చిత్రమది. ఆమె అంత అందంగా ఎలా ఉన్నారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. ఆ సినిమాకే శ్రీదేవి అందాన్ని తెచ్చారని తెలిపారు. 'హిట్ 3', అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2' ఒకే రోజు విడుదలవుతున్నాయి కదా.. పోటీ తప్పదా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. రైడ్ 2'కు ప్రాధాన్యమివ్వండి. అజయ్ సర్‌తో నాకు పోటీ- లేదు. మీకు వీలుంటే 'హిట్ 3'ను థియేటర్‌లో చూడండి' అని చెప్పారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు నాని.





# సాయి పల్లవితో మైత్రీ మూవీ మేకర్స్ లేడీ ఓరియేంటెడ్!

రామాయణం చిత్రంతో సాయి పల్లవి బాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. సీత పాత్రలో ప్రేక్షకుల్ని మెప్పించడానికి రెడీ అవుతుంది. బాలీవుడ్ లో ఆరంభ చిత్రమే గొప్ప సినిమా కావడంతో? భారీ బజ్ క్రియేట్ అవుతుంది. ఈ ఒక్క సినిమాతోనే సాయి పల్లవి పాన్ ఇండియాలో సంచలన మవుతుం దనే అంచనాలు ఏర్పడుతున్నాయి. తెలుగు, తమిళ్ , మలయాళంలో ఇప్పటికే తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది.

రామాయణం తర్వాత ఆ ఇమేజ్ రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో సాయి పల్లవి పాన్ ఇండియా ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసే ప్రయత్నాలు అప్పుడే మొదలైనట్లు సంకేతాలు అందుతున్నాయి. సాయి పల్లవి ప్రధాన పాత్రలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ లేడీ ఓరియేంటెడ్ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తెలుగు, హిందీలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాలనే ఆలోచనలో సదరు సంస్థ ఉన్నట్లు తెలిసింది.ఓ సీనియర్ రచయిత అందించిన స్టోరీ లాక్ చేసినట్లు తెలిసింది. కానీ దర్శకుడి వివరాలు మాత్రం ఇంకా బయటకు రాలేదు. సాయి పల్లవి ఇప్పటికే గార్గీ చిత్రంతో లేడీ ఓరియేంటెడ్ వరల్డ్ లో కి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఆ తర్వాత మళ్లీ ఉమెన్ సెంట్రిక్ చిత్రాల అవకాశాలు రాలేదు. ఈ నేపథ్యంలో మైత్రీ మూవీమేకర్స్ బ్యానర్లోనే సాయి పల్లవి సెకెండ్ లేడీ ఓరియేంటెడ్ చిత్రమవుతుంది.ప్రస్తుతం సాయి పల్లవి రామాయణం షూటింగ్ లోబిజీగా ఉంది. మొదటి భాగం చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. మే నుంచి రెండవ భాగం షూటింగ్ మొదలవుతుంది. రెండవ భాగం లో సాయి పల్లవి చాలా కీలక సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. సీతమ్మ వనవాసానికి సంబంధించిన సన్నివేశాలు రెండవ భాగంలోనే షూట్ చేస్తున్నారు. ఏడాదంతా రెండవ భాగం షూటింగ్ ఉంటుంది. అనంతరం వచ్చే ఏడాది మైత్రీ మూవీ మేకర్స్ సినిమా ఉండే అవకాశం ఉంది.